# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త






## 146 మంది విద్యార్థులు వేద, ఆగమ, స్మార్త పండితులు

### -వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ శివసుబ్రమణ్యఅవధాని



తిరుమల, జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:
141ఏళ్ళ చరిత్ర కలిగిన తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం 129వ స్నాతకోత్సవం గురువారం జరిగింది. వేద విజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్యఅవధాని విజ్ఞానపీఠంలోని 146 మంది విద్యార్థులను వేద, ఆగమ, స్మార్త పండితులుగా తీర్చి దిద్దడం జరిగిందన్నారు. స్నాతకులకు పట్టాలతో పాటు శ్రీవారి వెండి డాలర్‌ను అందజేశారు.

## సూరావారి పల్లిలో చోరీ



శ్రీకాళహస్తిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి మండలం సూరావారి పల్లిలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ ఇంట్లో జొరబడి భారీ ఎత్తున నగలు, నగదు తీసుకెళ్ళినట్లు ఫిర్యాదు అందినట్లు ఇన్‌చార్జి సిఐ నాగార్జున్‌రెడ్డి వివరించారు. విషయం తెలిసిన వెంటనే రూరల్ ఎస్ఐ వెంకటేష్ చేరుకొని పరిస్థితులను సమీక్షించారు. గ్రామానికి చెందిన ప్రసాద్ నాయుడు తమ కుటుంబసభ్యులతో రెండు రోజుల క్రితం చెన్నైకు వెళ్ళినట్లు గ్రామస్తులు పోలీసులకు వివరించారు. అయితే బుధవారం రాత్రి దొంగలు ఇంటి తలుపులు పగులగొట్టి ఇంటిలోప లకు వెళ్లి బీరు తాళాలు పగులగొట్టి అందులోని సుమారు పదిసవర్ల బంగారు, కిలో వెండి, సుమారు రూ.లక్ష నగదు కూడా తీసుకెళ్ళినట్లు ప్రాథమిక సమాచారం. గురువారం ఉదయం చుట్టుపక్కల వారు పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రసాద్ నాయుడుకు కూడా సమాచారం అందించారు. గ్రామాల్లో చోరీలు పెరుగుతున్నాయి. మండలం సుమారు వంద కిలో మీటర్లు ఉండటంతో పోలీసుల పర్యవేక్షణ కూడా కష్టమౌతుంది.

## బాంబు పెట్టేశాం...! కోర్టు పేలిపోతుంది...!

- చిత్తూరు కోర్టుకు బాంబు బెదిరింపు
- భయపడి కోర్టు నుండి పరుగులు తీసిన న్యాయవాదులు, కక్షిదారులు
- రంగంలోకి దిగిన పోలీసులు, బాంబ్ డిస్పోజల్ టీమ్
- కోర్టు భవనాలు మొత్తం క్షుణ్ణంగా తనిఖీలు
- బాంబు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు



బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో కోర్టులు తనిఖీలు నిర్వహిస్తున్న బాంబ్ డిస్పోజల్ టీమ్.

చిత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త:
చిత్తూరు జిల్లా కోర్టుకు గురువారం బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, ఇతర సిబ్బంది ఒక్కసారిగా హడలిపోయారు. చిత్తూరు కోర్టులో బాంబు పెట్టారని పోలీసులకు సమాచారం అందించడంతో వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ సత్వరం ఈ విషయంను ఎస్పీ తుషార్ డూడి దృష్టికి తీసుకెళ్ళారు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఏఆర్ ఎఎస్పీ దేవదాస్, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణిలకు సమాచారం అందించారు. ఏఆర్ ఎఎస్పీ దేవదాసు, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, బాంబ్ డిస్పోజల్ టీమ్, ఫైర్ సిబ్బంది హుటాహుటిన కోర్టు ప్రాంగణం చేరుకుని నాలుగు బృందాలుగా ఏర్పడి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కోర్టు భవనాల్లో ఎక్కడా బాంబు లేదని తేల్చడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఎప్పటిలా గురువారం సైతం యథావిధిగా కోర్టు ప్రారంభమైన కొద్ది సేపటిలోనే మధ్యాహ్నం 12 గంటల సమయంలో జిల్లా కోర్టు సూపరిటెండెంట్ అధికారిక ఇ-మెయిల్‌కు ఒక తెలియని వ్యక్తి నుండి ఒక బెదిరింపు మెయిల్ వచ్చింది. ఈ మెయిల్‌లో కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టామని, ప్రేలుడు పదర్థాలతో కోర్టును ధ్వంసం చేస్తామని, మధ్యాహ్నం 1.15 గంటలకు కోర్టులో ప్రేలుడు సంభవిస్తుందని బెదిరింపు మెయిల్ పెట్టారు. ఈ సమాచారంను పోలీసులకు చేరవేయడంతో వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ ఈ విషయంను ఎస్పీకి తెలియజేయడంతో ఎస్పీ ఆదేశాల మేరకు ఏఆర్ ఎఎస్పీ దేవదాసు, డిఎస్పీ సాయినాథ్, ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ డిటి సుధారాణిలకు సమాచారం అందించారు. అనంతరం ఏఆర్ ఎఎస్పీ, చిత్తూరు డిఎస్పీలతో పాటు బాంబ్ డిస్పోజల్ టీమ్, ఫైర్ సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు కోర్టు ప్రాంగణానికి చేరుకుని నాలుగు బృందాలుగా ఏర్పడి భద్రతా చర్యలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని కక్షిదారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించి కోర్టు గదిలోని ప్రతి గది, కారిడార్లు, కోర్టు హాల్స్ పరిసర ప్రాంతాలను బాంబ్ డిస్పోజల్ టీమ్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఐదు గంటల పాటు బాంబు కోసం వెతుకులాడిన బాంబ్ డిస్పోజల్ టీమ్‌కు కోర్టు ప్రాంగణంలో ఎక్కడా బాంబు పెట్టిన జాడలు కన్పించలేదు. కోర్టు ప్రాంగణంలో ఎక్కడా పేలుడు పదర్థాలు, అనుమానస్పద వస్తువులు లేవని పోలీసులు నిర్ధారించడంతో న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

## ఎస్వీఎంవీవీ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఆర్.ఉష



తిరుపతి యూనివర్సిటీ, జనవరి 8 ప్రభాతవార్త
ఎస్వీఎంవీవీ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ ఆర్. ఉష బాధ్యతలు స్వీకరించారు. ప్రొఫెసర్ ఆర్. ఉష రెండు దశాబ్దాలకు పైగా విస్తృతమైన బోధనా, పరిశోధనా మరియు పరిపాలనా అనుభవం ఉంది. 2013 నుండి ఆమె బయోటెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. అంతకుముందు 2006-2012 కాలంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2001-2005 మధ్య లెక్చరర్‌గా విధులు నిర్వహించారు. అలాగే శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతిలో టీచింగ్ అసిస్టెంట్‌గా, మరియు గా కూడా సేవలందించారు. ఆమెకు పీజీ స్థాయిలో 21 సంవత్సరాల బోధనా మరియు పరిశోధనా అనుభవం ఉంది. ప్రొఫెసర్ ఉష 63 పరిశోధనా వ్యాసాలను ప్రచురించగా, 8 పుస్తకాలు/ పుస్తక అధ్యాయాలను రచించారు. 9 జాతీయ పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహించడమే కాకుండా 2 పేటెంట్లను పొందారు. ఇప్పటివరకు 10 మంది పీహెచ్‌డీ పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించి పీహెచ్‌డీ!!!డిగ్రీలు అందించారు. ఒక విశ్వవిద్యాలయ స్టార్టప్‌లో! కూడా ఆమె అనుబంధంగా ఉన్నారు. 42 అంతర్జాతీయ, 67 జాతీయ సదస్సుల్లో పాల్గొనడంతో పాటు అనేక సదస్సులను నిర్వహించారు. ఈమె మలేసియా , సింగపూర్ , థాయ్ ల్యాండ్ ఎత్చ్ అకాడమిక్స్ లో భాగంగా సందర్శించారు. .ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ, మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజని, డిప్యూటీ రిజిస్ట్రార్ డా. బి. గీతావాణి, బోధనా మరియు బోధనేతర సిబ్బంది ప్రొఫెసర్ ఆర్. ఉష ను అభినందించి, ఆమె కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పక్షుల కిలకిలరావాలే పులికాట్

### - ప్రకృతి సంపదల పుట్టినిల్లు



సూళ్లూరుపేట, జనవరి 8 ప్రభాతవార్త
తెరచాప పడవల అందాలు. వలస పక్షుల విన్యాసాలు. మత్స్యసంపదను వేటాడే జాలర్లు.. ఇది సూళ్లూరుపేట నుంచి శ్రీహరికోటకు వెళ్లే రోడ్డు మార్గంలో పులికాట్ సరస్సులో నిత్యం కనపడే దృశ్యాలు. దేశంలో అతిపెద్ద రెండవ ఉప్పునీటి సరస్సు అయిన పులికాట్ ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తరించి ప్రకృతి సంపదల పుట్టినిల్లుగా భాసిల్లుతోంది. అపార మత్స్యసంపదల పుట్టినిల్లుగా పులికాట్ సరస్సు పేరొందింది. పులికాట్ రొయ్య అంటేనే తమిళంలో రొంబ రుచి అంటూ ఇక్కడ చెబుతుంటారు. వేలాదిమంది జాలర్లకు ఉపాధి కల్పిస్తూ జీవనవైవిధ్యం గల సరస్సు పులికాట్. వలస పక్షుల విడిది కేంద్రంగా సరస్సును ఎంచుకుని అక్టోబర్ నుంచి మార్చి వరకు తమ విన్యాసాలతో పక్షి ప్రేమికులకు కనువిందు చేస్తాయి. వలస పక్షుల్లో ఫ్లెమింగో, పెలికాన్, గ్రే హెరన్, పెయింటెడ్ స్టార్క్స్, తెడ్డుముక్కు కొంగలతో పాటు వివిధ రకాలైన బాతుల జాతులు, స్వదేశీ పక్షులు పులికాట్‌లో విహరిస్తుంటాయి. పక్షుల్లో రారాజు ఫ్లెమింగో (సముద్రపు రామచిలుక). దీని పేరుతోనే సూళ్లూరుపేట కేంద్రంగా గత 25 సంవత్సరాలుగా ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. మరో ముఖ్యమైన పక్షి పెలికాన్ (గూడబాతు). దొరవారిసత్రం మండలం నేలపట్టు చెరువులో గుడ్లు పెట్టి పిల్లలు పొదిగి పులికాట్‌ను ఆహార కేంద్రంగా ఆ పక్షి ఎంచుకుంటుంది. ముఖ్యమైన పక్షి అయిన ఫ్లెమింగో. ఇది శాఖాహారి, నాచ మాత్రమే ఆహారంగా తీసుకుంటుంది. ప్రస్తుతం పులికాట్‌లో ఫ్లెమింగోలు వేల సంఖ్యలో తమ విన్యాసాలు చేస్తున్నాయి. ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వచ్చే సందర్శకులు వీటి విన్యాసాలు చూడాలంటే సూళ్లూరుపేట, శ్రీహరికోట మార్గంలోని అటకానితిప్ప, కుదిరి తదితర ప్రాంతాల్లో వ్యూ పాయింట్స్ నుంచి వన్యప్రాణి విభాగం వారు ఏర్పాటు చేసిన బైనాకులర్స్ ద్వారా చూడవచ్చు. వీటితో పాటు మరికొన్ని విదేశీ, స్వదేశీ పక్షులు పులికాట్‌లో సందడి చేస్తున్నాయి.

## పండక్కి రండి సార్..!

### - ఫ్లెమింగో ఫెస్టివల్‌కు సీఎంకు ఆహ్వానం



సూళ్లూరుపేట, జనవరి 8 ప్రభాతవార్త
సూళ్లూరుపేట కేంద్రంగా నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌కు రావాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆహ్వానం పలికారు. గురువారం అమరావతికి వెళ్లి ఆయనకు ఆహ్వానపత్రికను అందించి పండక్కి రమ్మని కోరారు. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలను పండక్కి రావాలని ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎసిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, నాయుడుపేట ఎఎంసి ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ కమిటీ సభ్యులు బొమ్మన పళణి, టిడిపి నేతలు ఎస్‌కె రఫీ, నెలవల రాజేష్, పి.మాధవనాయుడు, వేమసాని శ్రీనివాసులునాయుడు, నాగేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, రఘు, టూరిజంశాఖ అధికారి జనార్ధన్‌రెడ్డి ఉన్నారు.

## తెలుగుదేశంను మరింత పటిష్టం చేస్తా

### - జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా షణ్ముగరెడ్డి ప్రమాణ స్వీకారం



చిత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త:
క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేయడానికి పై స్థాయి నాయకత్వం నుండి కింది స్థాయి కార్యకర్తల వరకు సమన్వయం చేసుకుని పక్కాగా కృషి చేస్తానని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సునీల్‌కుమార్ చౌదరిలతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అధ్యక్షత వహించగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన షణ్ముగరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రెపరెపలాడేలా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటిసీలు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ కార్యవర్గాల సభ్యులు కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య తాను వారధిగా వుండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి చిత్తశుద్ధితో వాటిని పరిష్కరించి పార్టీకి మరింత మంచిపేరు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ నూతనంగా ఎన్నికైన జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరిలకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, ఎపిఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీలు బిఎన్.రాజసింహులు, గౌనివారి శ్రీనివాసులు, పికెఎం కడా ఛైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటేల సురేంద్రకుమార్, పార్టీ సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, మోహన్, మాజీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ పాల్గొని నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మినీబ్రహ్మోత్సవం విజయవంతం చేద్దాం

### -టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి



తిరుమల, జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:
ఒకేరోజు ఏడు వాహనసేవలు తిరుమల మాఢవీధుల్లో ఊరేగ నుండటంతో ఈ ఉత్సవాన్ని అందరూ కలసి విజయవంతంచేయాలని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. అన్ని రకాల ఏర్పాట్లు, భక్తులకు సేవలందించేందుకు సీనియర్ అధికారులు, సిబ్బందిని నియమించుకుని ,కలసి సమన్వయంతో భక్తులకు తిరుమలలోని మాఢవీధుల్లో, గ్యాలరీల్లో నిరంతరాయంగా సేవలందించాలని వెంకయ్యచౌదరి సూచించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను పూర్తిస్థాయిలో సమష్టిగా విజయవంతం చేసినట్లే అదే స్ఫూర్తితో మినీబ్రహ్మోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. 24నుండి 26వరకు టైమ్‌స్లాట్ టోకెన్ల జారీ నిలుపుదలచేస్తున్నట్లు తెలిపారు. రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై ,సేవలపై టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఈఓ వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ విజిలెన్స్, పోలీసు విభాగాల అధికారులతో గురువారం మధ్యాహ్నం పద్మావతి విశ్రాంతి భవనంలో సమీక్షించారు.

## విన్నూతంగా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ క్లినిక్

### ప్రారంభించిన కలెక్టర్, జెసి మోర్యా రెడ్డి



తిరుపతి కలెక్టరేట్, జనవరి 8 ప్రభాతవార్త :
భూ సమస్యల పరిష్కార దిశగా.. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ కు శ్రీకారం చుట్టిందని, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన ప్రతి అర్జీలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి సత్వరమే రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఏర్పాటు చేసిన చంద్రగిరి నియోజకవర్గ పరిధి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమీషనర్ మోర్య జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, రోజ్మండ్, తహశీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ... ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఆస్పత్రులు ఉన్నట్టే . . భూముల సమస్య పరిష్కారానికి కూడా రెవెన్యూ క్లినిక్ పేరుతో సరికొత్త వ్యవస్థకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ తెలిపారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో గత 18 నెలల కాలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 38 వేల అర్జీలు ప్రజా సమస్యల పరిష్కారానికి అందాయని తెలిపారు. రెవెన్యూ క్లినిక్ కు వచ్చిన రైతులను (అర్జీదారులు) యొక్క భూ సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.. ఈ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ సంబంధించిన అన్ని మండలాల తాసిల్దారులు, ఆర్ ఐ లు, వీఆర్వోలు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ప్రజలకు సేవలు అందించండి



చిట్వేలి, జనవరి 8 ప్రభాతవార్త:
ప్రభుత్వ అధికారులు ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని ఎంపిపి టంగుటూరి చంద్ర అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారు లు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. పలు శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను సభాముఖంగా వెల్లడించారు. ఆరోగ్య అధికారిని నూతనంగా ప్రారంభించబడిన పీహెచ్సీలో పడకలు కొరత ఉందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ అధికారి చలపతి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ 24 గంటలు విద్యుత్ సరఫరా, లో వోల్టేజ్ సమస్యను అధికమించేందుకు ఆర్డిఎస్ ద్వారా ప్రత్యేక విద్యుత్ లైన్లు, నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సబ్సిడీ, బ్యాంకు రుణంతో కూడిన సోలార్ విద్యుత్తు అందరూ ఉపయోగించుకోవాలని, తద్వారా మిగులు విద్యుత్‌తో ఆదాయం పొందవచ్చన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గిరిధర్ మాట్లాడుతూ నీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామాలలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. విద్యాశాఖ అధికారి ఖాజా మొయిద్దీన్ మాట్లాడుతూ ప్రైమరీ పాఠశాలల్లో ఉపాధ్యాయుల అవసరం 115 మంది ఉన్నప్పటికీ, ఇటీవల నియమించిన అకాడమిక్ ఇన్స్‌స్ట్రక్చర్ లతో కలిపి 70 మంది మాత్రమే ఉన్నారని, మిగిలిన 45 మంది కొరత ఇబ్బందిగా ఉందన్నారు. ఐదు ఉన్నత పాఠశాలలకు గాను 4 ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. డిప్యూటీ ఎమ్మార్వో రామ్మోహన్ మాట్లాడుతూ సకాలంలో రేషన్ సరఫరా జరుగుతూ ఉందన్నారు. కాగా జిల్లా మార్పుతో పలు భూ సమస్యల ఇబ్బందులు పరిష్కార జాప్యం ఉన్నదన్నారు. రైల్వేకోడూరులో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేపట్టే విషయం ప్రభుత్వానికి తెలపాలని టిడిపి నాయకులు బాలు రామాంజనేయులు, ప్రజా ప్రతినిధులు సభలో వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎల్వి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్రమణ్యం రెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భక్తులకు రుచికర, నాణ్యమైన భోజనం అందించటమే లక్ష్యం

### స్టోర్స్‌ను తనిఖి చేసిన ఛైర్మెన్



శ్రీకాళహస్తి, జనవరి 8 ప్రభాతవార్త
భక్తులకు రుచికరమైన భోజనం అందించుటకు నాణ్యమైన సరకులను వాడటమే లక్ష్యంగా గురువారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ దేవస్థానం నిత్యాన్నదాన ప్రసాదం తయారు చేసే సరకులను తనిఖి చేసారు. ఆయనతో పాటు బోర్డు సభ్యుడు నాగరాజు ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నీతివంతమైన పరిపాలనతో పాటు వచ్చేభక్తులు నచ్చేరీతిలో ఉండాలని భావిస్తూ పరిశీలనలు జరుపుతున్నట్లు వివరించారు. అయితే ఛైర్మెన్ పరిశీనలలో రికార్డులు నమోదు చేసిన సరకుల రకాలకు సరఫరా జరుగు తున్న రకాలకు తేడాలు గుర్తించారు. అందులో కొన్నింటిని పరిశీలించగా వంటకు ఉపయోగించే నూనెను రికార్డుల్లో శెనగనూనె అని ఉంటే సరఫరా చేస్తున్నది. గోల్డ్ డ్రాప్ 15కిలోల టిన్నులు ఉండటం గమనించారు. అలాగే కందిపప్పు తాండూరు అని ఉండగా ఇతర రకం ఉన్నట్లు గుర్తించారు. ఇక బియ్యం సరఫరాలో కూడా తేడా గుర్తించారు. రికార్డుల్లో మాత్రం లలితా అని ఉండగా లలితాలోనే ఇతర రకం ఉన్నట్లు ఛైర్మెన్ గుర్తించారు. అయితే స్టోర్స్ గుమాస్తా ఛైర్మెన్ అడిగిన ప్రశ్నలకు పొంతనలేని దాటవేసే సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. స్టోర్స్‌లో లోపాలున్నట్లు ఛైర్మెన్ గుర్తించారు. ఇలాంటి పొరబాట్లు మరో సారి రాకుండా చూడాలని మొదటి సారి కాబట్టి మందలించారు. అలాగే రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి రోజూ 5వేలకు తగ్గకుండా భక్తులు భోజనం చేస్తున్నారని ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4గంటల వరకు వచ్చిన భక్తులకు భోజనం వడ్డిస్తున్నామని గుమాస్తా నాగభూషణం నాయక్ వివరించారు. ఇది భక్తులకు భక్తి భావంతో అందిస్తున్న ప్రసాదం కాబట్టి సిబ్బంది జవాబుదారి తనంతో పారదర్శకంగా వ్యవహారించాలని ఛైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ సూచించారు.

## తెదేపా జిల్లా అధికార ప్రతినిధిగా సాంబశివం



కుప్పం, జనవరి 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా కుప్పం మాజీఎంపిపి పి.సి. సాంబశివం గురువారం చిత్తూరులో ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయనను ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం,పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎఎంసి ఛైర్మన్ జిఎంరాజు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, కుప్పం మండల టిడిపి అధ్యక్షుడు రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర తదితరులు ఘనంగా సత్కరించారు.

## కుప్పం కోర్టులో పోలీసు అధికారుల తనిఖీలు



కుప్పం, జనవరి 8 ప్రభాతవార్త

చితూ_రు నగరంలోని జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుప్పంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అర్బన్ సిఐ శంకరయ్య నేతృత్వంలో ఎస్సై బాబు, పోలీసు సిబ్బంది ముందస్తు చర్యల్లో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. కోర్టు హాలుతో పాటు కోర్టు ప్రాంగణం, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బా ంబ్ స్క్వాడ్‌తో కోర్టు ప్రాంగణం అణువణువూ పరిశీలించారు.

## పోలీసులపై వైకాపా నేతల దూషణలు దారుణం

– మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

రామకుప్పం, జనవరి 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో పోలీసులపై వైకాపా నేతల దాడులు, దూషణలుదారుణమని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. 2021లో కుప్పంలో అప్పటి సిఐపై అప్పటి రెస్కో ఛైర్మన్ అనుచరుడు దౌర్జన్యం చేశారన్నారు. గురజాల ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి కూడా ఇటీవల దారుణ వ్యాఖ్యలు చేశారన్నారు. వైజాగ్ జిల్లాలో ఎమ్మెల్యే రామకృష్ణబాబు కార్యాలయంపై వైకాపా కార్యకర్తలు దాడి చేయడం జరిగిందన్నారు. చంద్రగిరిలో పోలీసు శాఖ స్థలాన్ని వైకాపాకు గతంలో కేటాయించారన్నారు. తప్పు చేసిన వాళ్లను వదిలేది లేదని పేర్కొన్నారు.

## నేడు కంగుందిలో మంత్రుల పర్యటన

కుప్పం, జనవరి 8 ప్రభాతవార్త

మండలంలోని కంగుంది గ్రామంలో జరుగుతున్న బౌల్డరింగ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు రాష్ట్రమంత్రులు శుక్రవారం వస్తున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విచ్చేస్తున్నారు. శనివారం రాష్ట్ర టూరిజ ం శాఖ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ హాజరవుతారు. వీరితో పాటు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం,జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి.వికాస్ మర్మత్, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు తదితరులు పాల్గొంటారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిసిఓ

కార్వేటినగరం, జనవరి 8 ప్రభాతవార్త:



కార్వేటినగరం సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని చిత్తూరు జిల్లా ప్రభుత్వ సమన్వయ అధికారిణి డాక్టర్ పద్మాం జలిదేవి ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని రికార్డు లను పరిశీలిం చారు.మందుల గదిని పరిశీలించి అన్ని రకాల టాబ్లెట్స్ వున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు.వైద్యాధికారులు అందుబాటులో వుం డాలని చెప్పారు.రోగులకు సిబ్బంది మంచి సేవలు అందించాలని ఆదేశించారు.ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలిం చారు.ఆమె వెంట ఆసుపత్రిలోని అన్ని గదులను పరిశీలించి ఏఏ గది దేనికి సంబంధించినవి అని అడిగి తెలుసుకున్నారు.ఆమెవెంటడాక్టర్లు లక్ష్మీపతి, యూసఫ్, కీర్తి,శృతి, దస్తగిరి, ఆసీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక అధ్యక్షుడిగా మణి

శ్రీరంగరాజపురం, జనవరి 8 ప్రభాతవార్త:

ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా కటికపల్లికి చెందిన మణి నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగంపల్లి మునస్వామి గురువారం మణికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతు గత నాలుగు దశబ్దాలుగా ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం పో రాటం సాగిస్తున్నానని, తనకు పదవిరావడానికి కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## ముగిసిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

సదుం జనవరి 7 ప్రభాతవార్త

మండల పరిధిలో ప్రారంభమైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం గురువారం నాటికి ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు అమ్మగారిపల్లె 415 ,బూరగమంద 795, చెరుకు వారిపల్లె 527,79ఏ చింతమాకుల పల్లె 211, కంభంవారిపల్లె 497, నడిగడ్డ 350, సదం 468, తాటికుంటపాలెం 124, తిమ్మానాయన పల్లె 327, ఊటుపల్లె 445, ఎర్రతి వారి పల్లె 264 మంది రైతులకు మొత్తం 4423 మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశామని తాసిల్దార్ ప్రమీల తెలిపారు. ఇప్పటివరకు పాస్ పుస్తకాలు అందనివారు కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు తమ దరఖాస్తులను సంబంధిత విఆర్ఓ ల ద్వారా సచివాలయంలో అందజేయాలనిఆమె చెప్పారు. తప్పులు దొర్లిన వారు వెంటనే సరి చేయించుకోవాలని చెప్పారు.

## నేడు మండల సమావేశం

పుల్లంపేట, జనవరి 8 ప్రభాతవార్త:

నేడు శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సభా భవనంలో నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ తమ నివేదికలతో హాజరు కావాలన్నారు మండలంలోని అందరూ ఎంపీటీసీలు జడ్పిటిసి సర్పంచులు హాజరుకావాలని తెలిపారు.

## వెదురుకుప్పం,కార్వేటినగరం మండలాలు తిరుపతి జిల్లాలో చేర్చాలి

వెదురుకుప్పం, జనవరి 8 ప్రభాతవార్త :



తుడ పరిధిలోగల వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ పొన్నా యుగంధర్ డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చాలని నిరసన దీక్ష నిర్వహిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా బాగా వెనుకబడిన మండలాలని తిరుపతి పట్టణానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని నిత్యం ప్రజలు ప్రతి అవసరానికి తిరుపతికి వెళ్ళడం జరుగుతుందని, అలాంటిది జిల్లాల పునర్ విభజనలో ఆ రెండు మండలాల ప్రజలకు కష్టం కలుగజేసే నిర్ణయాలు తీసుకున్నాయని విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరారు. మండలాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని స్పష్టం చేశారు. రేపు చిత్తూరు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామన్నారు. తిరుపతి జిల్లాలో కలిపే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. సమస్య పరిష్కారం లభించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడుతామన్నారు. ఆయనతో పాటు పలువురు టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖాతాదారులే బ్యాంకుకు మూలస్తంభాలు

కల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త



పులిచర్ల మండలంలోని ఎల్లంకివారిపల్లె భారతీయ స్టేట్ బ్యాంక్ ఖాతాదారుల సమావేశం బ్యాంక్ మేనే జర్ రామచంద్రబాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాతాదారులతో అన్ని బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీలతో బంగారుపై వ్యవసాయ రుణాలు, పాడి పరిశ్రమలకు, కోళ్ల పరిశ్రమలకు, వ్యాపారం సముదాయంకు ఉద్యోగస్తుల జీవనం పై రుణాలు విరివిగా రుణాలు మంజూరు చేస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బ్యాంకు ఉద్యోగులు సురేష్, కరుణాకర్, సిబ్బంది ఎల్లవేళ్లల ప్రజలకు అందుబాటులో ఉండి బ్యాంకును ఎంతో ముందుకు తీసుకుపోవాలని కృషి చేస్తున్నామన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి బ్యాంకును ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ సమావేశంలో ఖాతాదారులు, వ్యాపారస్తులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## కనీసం సమాచారం ఇవ్వరా..? సర్పంచులు, ఎంపీటీసీలు

పూతలపట్టు, జనవరి 8 ప్రభాతవార్త



మండల సర్వసభ సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీపీ కుమారి అధ్యక్షతను నిర్వహించారు. అభివృద్ధికి మేం అడ్డు కాదు. కానీ మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి కానీ, సంక్షేమ పథకాల వివరాలు తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వకపోవడమేంటి..? ఎస్సీ సర్పంచ్‌లు అంటే అంత నిర్లక్ష్యమా అని బైటపల్లి సర్పంచ్ రామతులసి ఎంపిడిఓ నాగరాజును నిలదీశారు. అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై చర్చించాల్సి న సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులను అధికారులు నిర్లక్ష్యం చేస్తుండటంపై సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ నేపథ్యంలో అధికారులు ఆయా పంచాయతీలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. అయితే బైటపల్లి పంచాయతీలో అసలు పనులు ఎక్కడ జరుగుతున్నాయని, కనీసం తమకు సమాచారం కూడా ఇవ్వకపోతే ఎలా అని అక్కడి సర్పంచి రామ తులసి ఆవేదం వ్యక్తం చేశారు. దీనిపై ఎంపిడిఓ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో వెంటనే ఆకనంబట్టు సర్పంచ్ ఎమ్మెస్ మణి ఎంపిడిఓ తీరును ఖండించారు. తమ పంచాయతీలో పీఎంఎజెవై కింద రూ. 20 లక్షలు మంజోరయ్యిందని, కానీ ఉద్దేశ్య పూర్వకంగా రూ.రెండు లక్షలు పనులను రద్దు చేసారని అన్నారు. ఎస్సీ నిధులు, దళిత సర్పంచ్ లు అంటే అంత అలుసా అని అన్నారు. దీనితో సభ వాడీ వేడిగా ప్రారంభం అయ్యింది. కొందరు అధికా రులు గైర్హాజరు కావడంపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు జవాబుదారీ ఉండాల్సి న అధికా రులు ఇలా దుమ్మా కొట్టడం సరికాదని హితవు పలికారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రమేష్ బాబు, జడ్పిటిసి దేవిక, సర్పంచులు, ఎంపీటీసీ లు పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫేస్ పరిశ్రమ ఏర్పాటుకు స్థలపరిశీలన

కుప్పం, జనవరి 8 ప్రభాతవార్త



విద్యుత్ పరికరాల తయారీ విభాగ ంలో ప్రముఖమైన ఇన్‌ఫేస్ సంస్థ కుప్పంలో పరిశ్రమ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించినట్లు ఎపిఐఐసి డైరెక్టర్ మల్లా నూరు ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఇటీవలే ఈ సంస్థను ఆహ్వానించడంతో సంస్థ బృందం కుప్పం విచ్చేసిం దన్నారు. దీంతో ఈ సంస్థ ద్వారా పరిశ్రమ ఏర్పాటు కు సంబంధించి తగు స్థలాలనుసంస్థ ప్రతినిధులతో పరిశీలించినట్లు చెపా ్పరు. అంతకుముందు ఇన్‌ఫేస్ బృందం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌తో సమావేశమైనట్లు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం ప్రాంతంలో వివిధ రకాల పరిశ్రమల స్థాపనకు ఎపిఐఐసి ద్వారా చర్యలు చేపట్టడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## చిత్తూరుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

కుప్పం, జనవరి 8 ప్రభాతవార్త



చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీనూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్య క్రమంకు కుప్పం నుంచి ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ నేతృత్వంలో పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. అనంతరం ప్రమాణస్వీకార సభలో డా॥ శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, కార్యవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్‌డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎఎంసి ఛైర్మన్ జిఎంరాజు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, నాలుగు మండలాల నేతలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఊహలకు దృశ్య రూపమే చిత్రలేఖనం : నాయుని

చౌడేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త



మనిషి ఊహలకు దృశ్య రూపమే చిత్రలేఖనమని విజవాణి విద్యాసంస్థల అధినేత నాయుని చంద్రశేఖర్‌మూర్తి అన్నారు. విజయవాణి నగర్‌లోని విద్యా సంస్థలలో గురువారం విద్యార్థులచే వేయ బడ్డ చిత్రలేఖనాల ప్రదర్శన జరిగింది. విద్య తోపాటు చిత్రలేఖనం జ్ఞానం వుంటే వారి భవిష్యత్తు బంగారు మయమవుతుందన్నారు. పాఠశాలలో చిత్రలేఖకుడు బాలాజీ ఆధ్వర్యంలో పలు రకాల పెయింటింగ్స్, చిత్రలేఖనాలను ప్రదర్శించారు. మొదటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులచే వేయబడ్డ 6వేలు చిత్రాలు చూపరులను ఆకట్టుకొన్నాయి. విజవాణి విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

చౌడేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త



రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కోవాలని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమే ష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్దకొండామర్రిలోని ఆర్ఎస్‌కేలో రైతులకు యూరియాను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. అర్హత రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తారన్నారు. అనంతరం ప్రభుత్వం రైతులకందిస్తున్న పథకాలను గురించి వివరించారు. తేదేపా సీనియర్ నాయకులు పూల చంద్రమౌళి, ఆవుల రామచంద్రయ్య, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## హుండీ ద్వారా రూ. 48.85లక్షల ఆదాయం

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 8 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ. 48,85,165లు ఆదాయంగా సమ కూరిందని ఇఓ, ఉపకమీ షనర్ ఏకాంబరం తెలి పారు. కొండపై 31రోజు లకు గాను నిర్వహించిన హుండీ ద్వారా నగదుతో పాటు 19గ్రాముల బం గారం, 292గ్రాముల వెం డిని భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. రణభేరీ గంగమ్మ వద్దగల హుండీ ద్వారా రూ. 28,943లు ఆదాయంగా సమకూరిందన్నారు. చిత్తూరు జిల్లా దేవాదాయధర్మాదాయశాఖ ఎసీ చిట్టెమ్మ, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది, సేవక్‌లు పాల్గొన్నారు.

## తూగుండ్రం గ్రామాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



గంగాధర నెల్లూరు జనవరి 8 ప్రభాతవార్త:

మండలంలోని తూగుండ్రం పంచాయతీ గ్రామాల లో గురువారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పర్యటించారు.గ్రామాలలో డ్రైనేజీ సమస్యలను పంచాయతీ వాసులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన గ్రామాలలో పర్యటించి ప్రజల వద్ద నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు.గ్రామాలలోని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి యునైటెడ్ ఫ్యామిలీ సర్వే త్రాగునీటి ట్యాంకుల పరిశుభ్రత క్లోరినేషన్, ఇంటి పన్నుల వసూళ్లపై ఆయన సిబ్బందితో చర్చించారు. గ్రామాలలో మురికి నీటి కుంటలు, పేడదిబ్బలు లాంటివి నివాస గృహాల వద్ద లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్‌తో పాటు ఎంఆర్ఓ మనోహర్ గౌడ్, సచివాలయ సిబ్బంది. నాయకులు జీవా, శాంత కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు



సదుం, జనవరి 7 ప్రభాతవార్త

సదంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సదుము పోలీసులు మరియు ఈగల్ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సదుం ఏఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని శారీరక సమస్యలు తెచ్చిపెడతాయని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులు డ్రగ్స్ ముఠాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. గంజాయి వల్ల యువత పెడత్రోవ పడుతుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం నిఘా ఉంచాలని చెడు స్నేహాలకు దూరంగా పెంచాలని సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని దానికి సంబంధించి దగ్గర్లోని పోలీస్ స్టేషన్ అధికారులకు కానీ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1 9 7 2 గాని ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. అనంతరం విద్యార్థుల చేత మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యులు, ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు డివిజన్

## ఓబులవారిపల్లి పోలీసులు సేవలు భేష్

విధులు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన డిఎస్పి...

ఓబులవారిపల్లి, జనవరి 8 ప్రభాతవార్త,



ఓబులవారిపల్లి పోలీసులు పనితీరు సేవలు బేసిని రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు అన్నారు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిశీలించి రికార్డులను అకస్మితంగా తనిఖీ చేశారు అన్ని విధాల ఓబులవా రిపల్లి పోలీసులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతూ చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అన్నారు చోరీలు జరిగినప్పటికీ 36 గంటల్లో దొంగలను పట్టుకుని బంగారు రికవరీ చేయడం ఎంతో అభినందనీయం అని ఆయన ప్రశ్నించారు ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నుప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు ఓబులవారిపల్లి పోలీసులు ఉన్నారు.

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

చిట్వేలి, జనవరి 8, ప్రభాతవార్త:



స్థానిక కొత్త బస్టాండు నందు డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపినట్లు గ్రామ ఉపసర్పంచ్ ఉమామ హేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం తాను మాట్లాడు తూ డ్రైనేజీ నందు మరుగు అడ్డంకి ఏర్పడి, దుర్వా సనతో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందిని గమనించి పూర్తిస్థాయిలో మరుగును తొలగించామన్నారు. అంతేకాక డ్రైనేజీ కాలువపై ప్రమాదాలు జరగకుండా సిమెంటు బండలను ఏర్పాటు చేశామన్నారు. కార్యాలయ సముదాయంలోని మరుగుదొడ్లను అందుబాటులోకి తెచ్చామని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. అధికారులు,పంచాయతీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఠాణాను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి

చిట్వేలి, జనవరి 8, ప్రభాతవార్త:



స్థానిక పోలీస్ స్టేషన్‌ను రేణిగుంట డిఎస్పి వై.శ్రీనివాసరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను,కేసుల వివరాలను, ఠాణా పరిసరాలను పరిశీలించారు. తదుపరి పాత్రికేయులతో సమావేశం నిర్వహించి మండల ప్రధాన సమస్యలను చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ, చికెన్ వ్యర్థాలు, ఖనిజ రాయి, కట్టెలు తరలింపు, వాహన చలానా లలో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను పాత్రికేయులు వివరించారు. దీనిపై డీఎస్పీ స్పందిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హెల్మెట్ ధరించినదే పెట్రోల్ నింపరాదన్న పాలసీ తీసుకురావాలని,మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు చేపట్టాలన్నారు. సంక్రాంతి పండగ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టాలని సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వినోద్ కుమార్ లకు సూచించారు. స్థానిక ఎస్సై వినోద్‌కుమార్ గ్రామాలలో, పాఠశాలలలో నిర్వహిస్తున్న చట్టంపై అవగాహన, ఆన్లైన్ మోసాలు, దిశ యాప్ ఉపయోగం సంబంధిత కార్యక్రమాలను అభినందించారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగించాలని డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో సహ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కును పంపిణీ చేస్తున్న ముక్కా వరలక్ష్మి

ఓబులవారిపల్లి, జనవరి 8 ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగంపేట పంచాయతీల లో ఇంటింటికి తిరుగుతూ. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశార. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో పాటు పేదలకు ఆసుపత్రిలో చికిత్స పొంది మెడికల్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం సీఎం ఆఫీస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి. పార్టీలకు కులాలు కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ నీకే ఆ ఘనత దక్కిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి కూటమి నాయకులు ప్రేమ్ కుమార్ నాగేంద్ర కోటేశ్వర్ నాయుడు గజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాస్ సినిమా పట్ల భారీ ర్యాలీ

రైల్వేకోడూరు జనవరి 8 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో గురువారం సాయంత్రం సినిమా హీరో ప్రభాస్ సినిమా రాజా సాబ్ రిలీజ్ ను పురస్కరించుకొని క్షత్రియ సంఘం, అల్లూరి యువజన సేవా సంఘం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న చందన్ సినిమా హాల్ వరకు భారీగా మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు, ఎస్సై లక్ష్మి ప్రసాద్ రెడ్డిలు వాహనదారులకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూశారు. ర్యాలీలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ రవికుమార్ రాజు బిజెపి నాయకులు గడ్డం శంకర్ రాజు మరియు నియోజకవర్గానికి చెందిన ప్రభాస్ అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగులో మెళకువలపై రైతులకు అవగాహన



రైల్వే కోడూరు జనవరి 8 ప్రభాతవార్త :

డాక్టర్ వైయస్సా ర్ ఉద్యాన కళాశాలలో ఐకార్ ఐఐఎంఆర్ వారి సహకారంతో ఉపప్రణాళికలో భాగంగా కళాశాలలో చిరుధాన్యాల సాగులో మెళకువలపై రైతులకు అవగాహన, వనరుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షత వహించిన అసోసియేట్ డీన్ డాక్టర్ పి టి శ్రీనివాస్ చిరుధాన్యాల ప్రాముఖ్యతను గురించి రైతులకు వివరించారు. ఈ ప్రాజెక్టులో భాగమైన ప్రధాన పరిశోధ కురాలు డాక్టర్ లలిత కదిరి, డాక్టర్ కె వెంకట సతీష్, సహ ప్రధాన పరిశోధకుడు డాక్టర్ కే ఈ వీరే ష్ కుమార్ చిరుధాన్యాల యాంత్రీకరణను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు చిట్వేలి, వైకోట, ఓబులవారిపల్లి మండలాల నుంచి రైతులు పాల్గొన్నారు. రైతులకు విత్తనాలు, బ్యాటరీస్, స్ప్రేయర్లు, ఎరువులు, చిరుధాన్యాలపై పుస్తకాల కూడా ఉచితంగా పంపిణీ చేశారు. సయ్యద్ సదరునిల్లిసా,వైదీప్తికిరణ్,శాంతాకుమార్ బోధన అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతుల నైపుణ్యాలు అమోఘం

తిరుపతి విద్య,జనవరి 8 ప్రభాత వార్త



ప్రత్యేక ప్రతిభా వంతులలో అమోఘమైన నైపుణ్యాలు దాగి ఉంటాయని వాటిని వెలికి తీసి ప్రొత్స హించడం అభినందనీయమని డీఈఓ కేవీఎన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం తిరుచానూరు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్లో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఆర్ట్స్ అండ్ కల్చరల్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక అవరాల పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. అనంతరం ప్రతిభ చూపిన 60మంది ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసున్నీసా బేగం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్, ఉప విద్యాశాఖాధికారి ఇందిరా దేవి, జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బి చంద్రశేఖర్రెడ్డి, ఏఎస్ఓ సారధి, సీఎంఓ సురేష్, తిరుపతి రూరల్ మండల విద్యాశాఖాధికారి పద్మజ, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బి.వి.బి లో యోగద సత్సంగ్ సొసైటీ ఆధ్యాత్మిక ఉపన్యాసం

తిరుపతి విద్య,జనవరి 8 ప్రభాత వార్త



బి.వి.బి లో శ్రీ వేంకటేశ్వర విద్యాలయలో ఎనిమిది , తొమ్మిది తరగతుల విద్యార్థులకు యోగద సత్సంగ్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు ఆధ్యాత్మిక ఉపన్యాసం నిర్వహించారు. భారతీయ విద్యా భవన్ సంచాలకులు , కోశాధికారి డాక్టర్ నడింపల్లి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ శ్రీశ్రీ పరమహంస యోగానంద ఒక యోగి ఆత్మకథలో క్రియా యోగమును పరిచయం చేశారని,ఒక యోగి ఆత్మకథ ప్రతి ఒక్కరు చదవవలసిన ఆధ్యాత్మిక గ్రంథమని,మానవుని మనసు అనేక ఆలోచనలు పుట్ట యని ,మనసు చంచలమైనదని,మనసును నియంత్రించగలిగే గొప్ప సాధనం యోగ అని తెలియజేశారు. రాంచి వై ఎస్ ఎస్ ఆశ్రమ సమన్వయ కర్త శ్రీ స్వామి శంకరానంద గిరి మాట్లాడుతూ యోగద సత్సంగ సొసైటీ స్థాపకులు శ్రీశ్రీ పరమహంస యోగానంద భారతీయ సంస్కృతిని, క్రియాయోగ ప్రాముఖ్యతను పాశ్చాత్యులకు తెలియజేసి విశ్వవ్యాప్తం చేశారని తెలియజేశారు.యోగద సత్సంగ్ సొసైటీ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు సంబంధించి ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రిన్సిపల్ శ్రీమతి డి. పద్మజ మరియు వైస్ ప్రిన్సిపల్స్ ,పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు,యోగద సత్సంగ్ సొసైటీ సభ్యులు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిప్రదిక్షణ రోడ్డు కుచించుకు పోతోంది

తొట్టంబేడు,జనవరి 8 ప్రభాతవార్త

శివభక్తులు పరమపవిత్రంగా భావించి ఏడాదిలో రెండు సార్లు నిర్వహించే గిరి ప్రదక్షిణ రోడ్డు రోజు రోజుకు కుచించుకు పోతుందని దానిని కాపాడాలని గ్రామీణ ప్రజలు అధికారులకు మొరబెట్టుకున్నారు. గురువారం గ్రామాలకు చెందిన వారు ధర్మకర్తల మండలి, ఇఓ కార్యాలయం,మున్సిపల్ కమిషనర్లకు మొరబెట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గిరి ప్రదక్షిణకు కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లును ఏర్పాటు చేస్తున్నారు. అయితే కాలి బాట లేక పలువురు భక్తులు అసంతృప్తికి గురౌతున్నారన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన రోడ్డు పక్కన కనీసం 10అడుగుల కాలి బాటను ఇటు అటు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల 16న అలాగే ఫిబ్రవరిలో గిరిప్రదక్షిణ ఉందని అప్పటిలోపల పూర్తి చేసి భక్తుల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రహదారుల ఏర్పాటు పేరుతో కొండలను,ఔషధ మొక్కలను అవసరానికి మించి తొలగిస్తున్నారని ఇది సహేతుకం కాదని ఆవేదన వ్యక్తం చేసారు. గిరి ప్రదక్షిణతో పాటు ఆస్తులను కాపాడాలని కోరారు.

## అర్ధరాత్రి పూజల కేసు కొట్టివేత

శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎఇఓగా పని చేస్తూ ప్రస్తుతం కాణిపాకం ఎఇఓగా విధులు నిర్వహిస్తున్న ఎకే.ధనపాల్పై కేసును కొట్టివేసినట్లు సమాచారం అందింది.2019లో శ్రీకాళహస్తి వేడాం గ్రామ సమీపంలో కాలభైరవ ఆలయం లో అనుమతి లేకుండా అర్ధరాత్రి పూజలు చేసారని రూరల్ పోలీసుస్టేషన్లో కేసు నమోదు కాబడి విచారణ జరిగింది.ఈ కేసుకు సంబంధించి ఎకె ధనపాల్,మరి 8మంది పైకేసు నమోదు చేసారు.ఈ కేసుకు సంబంధించి క్రిమినల్ న్యాయవాది విప్పరపల్లి సాయిరాం వాదించారు.ఈ కేసుకు సంబంధించి గురువారం శ్రీకాళహస్తి అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ జోరేపల్లి కృష్ణప్రియ తీర్పు ఇస్తూ కేసును కొట్టివేసారు.

## తిరుమల పవిత్రతపై పగబూనిన భూమన బ్యాచ్

శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త



ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందూ భక్తజనుల చేత పూజింపబడుతున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి పైన తిరుమలపై మాజీ టిటిడిచైర్మెన్ భూమన కరుణాకర్రెడ్డి బ్యాచ్ పగబూని అపవిత్రం చేయటానికి అభాసుపాల్జే యటానికి ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్రావు ధ్వజమెత్తారు.ఈ సందర్బంగా గురువారం ఏర్పాటు చసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమలలోని కౌస్తుభం అతిథి గృహాల వద్ద మద్యం బా టిళ్ళ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా వైకాపా కుట్రకోణం వెలుగులోకి వచ్చిందన్నారు.కావాలనే పథకం ప్రకారం మద్యం బాటిళ్ళు, పెట్టించి,పథకం ప్రకారం ప్రచారం చేయించి తద్వార లబ్ది పొందా లని కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు ఆపాదించాలని జగన్మోహన్రెడ్డి అనుచరులు విఫల యత్నం చేసారన్నారు. సమావేశంలో ఆయనతో పాటు మిన్నల్రవి, బీమాల భాస్కర్ముదిరాజ్, డివినారాయణ, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, నాగరాజు, మణి, గంగనపల్లి రమష్, కృష్ణమూర్తి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు నశిస్తున్నాయి!

శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త



రాష్ట్రంలోనూ, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోనూ శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడిందని మైనారిటీ నాయులు శివమెత్తారు. గురువారం వారు మాట్లాడుతూ తెలుగురాష్ట్రాల్లోని పోలీసు శాఖలో పై నుంచి కింది అధికారుల వరకు క్రైస్తవ,మైనారిటీ ముస్లింల కోసం సంపూర్ణ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు.అనంతపురంలో ఆదివారం కోర్డురోడ్డులో ఉండే గ్రాస్పుల్ చర్చి నుంచి సువార్త ప్రకటించడానికి వెళ్ళిన దారిలో వారి మీద కొందరు పైశాచికంగా విధ్వంసకాండ జరిపారన్నారు. సువార్తవ్యాన్ మీద దాడి చేసి ధ్వంసం చేసారన్నారు. క్రైస్తవ భక్తులను రాళ్ళతో కొట్టి గాయపరచి 'జై శ్రీరామ్' అని పలికేవరకు దాడి చేయటం అమానుషమన్నారు. మనం లౌకిక రాజ్యంలో ఉన్నామా? లేక ఇంకొకైమైన వాదంలో ఉన్నామా? అని ప్రశ్నించారు.ఈ మీడియా సమావేశంలో క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటి ఫౌండర్ కె.సుందర్రాజ్, శ్రీకాళహస్తి అధ్యక్షుడు వి.అంబ్రూష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల భద్రత సమాజానికి రక్ష

ఏర్పేడు,జనవరి 8 ప్రభాతవార్త



బాలికల భద్రత సమాజానికి రక్ష అని గురువారం ఏర్పేడు మండలం పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఏర్పేడు పోలీసులు వివరించారు. బాలికలు,మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సమావేశం వైస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రేణిగుంట ఎసడిపిఓ వై.శ్రీనివాసరావు,ఏర్పేడు సిఐ శ్రీకాంత్రెడ్డి హాజరై మహిళా చట్టాలకు సంబంధించి విద్యార్థి దశ నుంచి అవగాహన కల్గి ఉండాలన్నారు. విద్యార్థులు గ్రామాల్లో ఇళ్ళలో మహిళా చట్టాలకు సంబంధించి వివరించారు. ముఖ్యంగా ర్యాగింగ్, ఈవ్టీజింగ్,మహిళలు మరియు బాలికల భద్రత, గుడ్ టచ్ అండ్ బ్యాడ్టచ్,శక్తి యాప్,డయల్ 112 ఎమర్జెన్సీ సేవలు, ఆన్లైన్ సైబర్ నేరాలు వంటి అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఏర్పేడుఎస్ఐ రవిప్రకాష్,చెంచుమునిరెడ్డి, హిమబిందులు పాల్గొన్నారు. ఈఅవగాహన కార్యక్రమాల ద్వారా బాలికల్లో చట్టాలపై అవగాహనలతో పాటు ధైర్యం,బాధ్యతాయుతమైనప్రవర్తన పెంపొందించ టమే లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తుందని అధికారుల విద్యార్థులకు వివరించారు.

## ఇచ్చిన డబ్బులు అడిగితే కేసు పెట్టారు: బాధితురాలు

రేణిగుంట జనవరి 8 ప్రభాతవార్త




పుణ్యానికి పోతే పాపం చుట్టుకుంది అన్న చందాన ఇచ్చిన డబ్బులు అడిగినందుకు తనపై అక్రమ కేసులు పెట్టారని సీతాపురం గ్రామానికి చెందిన నిర్మల ఆవేదన వ్యక్తం చేసింది. గురువారం రేణిగుంట పట్టణంలో నిర్వహించిన పాత్రికేయులు సమావేశంలో నిర్మల మాట్లాడుతూ తారకరామ నగర్ సుందరయ్య కాలనీకి చెందిన ఓ మహిళకు అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి పూచి కత్తుతో సుమారు మూడు సంవత్సరాలు క్రితం 10 లక్షల రూపాయలు నగదు ఇచ్చానని తెలిపింది. ఆపదలో ఉన్న ఆమెను ఆదుకోవాలని రూపాయి రూపాయి కూడబెట్టి సంపాదించిన డబ్బును అప్పుగా ఇచ్చానని తెలిపింది. మూడు నెలలు మాత్రమే వడ్డీ ఇచ్చి అనంతరం వడ్డీ ఇవ్వడం మానేసి ఇచ్చిన డబ్బులు ఇవ్వలేదని తెలిపింది. డబ్బులు అడగడానికి వెళ్లిన తనను అసభ్యకర పదజాలంతో మాట్లాడి దాడి చేసినట్లు ఆరోపించింది. అంతేకాకుండా తనపై తప్పుడు కేసు బనాయించారని తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణం జోక్యం చేసుకొని న్యాయం చేయాలని మీడియా ద్వారా కోరింది.

## రాస్, జన శిక్షణ సంస్థాన్ సంస్థ ఆధ్వర్యంలో

ఆర్యవర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమం



పుత్తూరు రూరల్, జనవరి 8 ప్రభాతవార్త: రాష్ట్రీయ సేవా సమితి(రాస్) మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, డైరెక్టర్ శ్రీ నాగరాజు ఆదేశాను సారం మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం గురువారం పుత్తూరు, కార్వేటినగరంలలో ఉచిత కుట్టు మిషన్లు, బ్యూటిషన్, ఆర్యవర్క్, ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాస్ పొదుపు సంఘాల కోసం ఏర్పాటు చేసిన వంద రోజులు ఉచిత టైలరింగ్, బ్యూటిషన్ ఆర్యవర్క్ శిక్షణ, జన శిక్షణ సంస్థాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాకెట్ చుడిదార్లను కత్తిరించడం కుట్టడం, జాకెట్లపై వివిధ రకాల డిజైన్లు రూపొందించడం, వ్యక్తులను అందంగా రూపొందించడం అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నేర్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గురువారం 75 మందికి, శిక్షణకు సంబంధించినటువంటి ఉచిత మెటీరియల్ని అందజేశారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో జేజేఎస్ డైరెక్టర్ మోహన్, హరి, పద్మనాభంలు మాట్లాడుతూ మహిళలు ఇంటికి పరిమితం కాకుండా వృత్తి శిక్షణ పట్ల ఆసక్తి కనిపించడం, సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని పిల్లల్లో ఉన్న విద్యా నైపుణ్యాలకు అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 75 మంది సభ్యులు, రాస్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వరులు, రాస్ సిబ్బంది వేదాచలం, ఉష, కనకవల్లి, ధనలక్ష్మి, జయలక్ష్మి, భారతి, సుజన, రేవతి, మీనా, మునిరత్నమ్మ, స్వామి, శరవణన్, లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## పుత్తూరు అర్బన్ హౌసింగ్ మండల్ ఇన్చార్జిగా శంకర్కుమార్ బాధ్యతలు

పుత్తూరు రూరల్, జనవరి 8 ప్రభాతవార్త: రాష్ట్ర స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీఎస్ హెచ్సీఎల్) పుత్తూరు అర్బన్ మండల్ ఇన్చార్జి(ఎంఐసీ)గా ఆర్.శంకర్కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. తన జాయినింగ్ నివేదికను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్కు సమర్పించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శంకర్కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ హౌసింగ్ పథకాలను పారదర్శకంగా, వేగంగా అమలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## చిత్తూరుకు తరలివెళ్లిన టీడీపీ నేతలు

విజయపురం, జనవరి 8 ప్రభాతవార్త:



చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి మునిభాస్కర్రాజు పదవి ప్రమాణానికి టీడీపీ నేతలు మండలం నుంచి చిత్తూరుకు గురువారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. చిత్తూరులో ఆయనను పలువురు నాయకులు పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీపతిరాజు, చిత్తూరు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు చుక్కా ధనంజయయాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్రాజు, నాయకులు బాలసుబ్రహ్మణ్యంరాజు, సుధాకర్రాజు, వరదరాజులు, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు

తిరుపతి యూనివర్సిటీ, జనవరి 8 ప్రభాతవార్త



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సంగీత,నృత్య మరియు లలిత కళల విభాగం నందు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన సందర్భంగా విభాగాధిపతి ఆచార్య ఆర్ఎన్ఎస్ శైలేశ్వరి మరియు డాక్టర్ యు హిమబిందు త్యారాజ స్వామి ఆరాధనను నిన్న ఘనంగా నిర్వహించారు. ఇందులో అనేకమంది కళాకారిణులు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో చదువుకుంటున్నటువంటి విద్యార్థినులు, బోధన సిబ్బంది ఈ కార్యక్రమంలో ఘనరాగ పంచరత్నాలను గానం చేశారు. చివరగా పవమానసుతుడుబట్టు అన మంగళ కీర్తనతో ముగించారు. మరియు ఈరోజున సంక్రాంతి సంబరాలను ముందుగా భోగి మంటతో ప్రారంభించి గొబ్బెమ్మను పేర్చి దాని చుట్టూ విద్యార్థినులు బోధన సిబ్బంది బోధనేతర సిబ్బంది నృత్యం చేశారు. ఇటువంటి సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేటటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆచార్య వి ఉమా , రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజనీ మరియు కొత్త రిజిస్ట్రార్ గా గా పదోన్నతి పొందిన ఆచార్య ఆర్ ఉష సంగీత విభాగానికి అభినందనలు తెలియజేశారు.

## రేపు రాత్రికి జీ తెలుగులో

సరిగమప లిటిల్ ఛాంప్స్గ్రాండ్ పినాలే

తిరుపతి,జనవరి 8ప్రభాతవార్త:



అత్యంత ప్రజాదరణ పొందిన జీ తెలుగు సరిగమప లిటిల్ చాంప్స్ తుది అంకానికి చేరుకుంది. జనవరి 10 శనివారం రాత్రి 9గంటలకు ప్రసారం కానుంది.చిచ్చరపిడుగు వరుణవి ఆటపాటలకు మెగాస్టార్ ముగ్ధుల య్యాడు. విడుదలైన ప్రోమోలో మెగాస్టార్ చిరంజీవి అద్భుత ప్రతిభతో చిన్నారి వరుణవి ఆకట్టుకుంది. లిటిల్ చాంప్స్గ్రాండ్ పినాలెలో షో ప్రారంభం నుండి తనగాత్రంతోనే కాకుండా బుజ్జిబుజ్జి మాటలతో ఎందరో అభిమానులను సంపాదించుకుంది. ఆదివారం సాయంత్రం సంక్రాంతి అల్లుళ్ళు పండుగకి వస్తున్నారు వంటి ఈవెంట్ ప్రసారం కానుంది.

## జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

సత్యవేడు, జనవరి 8 ప్రభాతవార్త:



సత్యవేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సి పాల్ వెన్నపూస వెంకట రామిరెడ్డి ఆధ్వ ర్యంలో కళా శాల విద్యార్థిని, విద్యార్థులు ముందస్తు సంక్రాంతి వేడుక లను ఘనంగా జరుపుకున్నా రు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, థ్రెడ్ అండ్ నీడల్, టగ్గాఫ్ వార్, వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సి పాల్ వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం నాడు బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు అధ్యాపకులకు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు టిడిపి యంపి కమిటి ఉపాధ్యక్షులు వాసు

నింద్ర,జనవరి 8 ప్రభాతవార్త :



చిత్తూరు టిడిపి పార్లమెంట్ కమిటి ఉపాధ్యక్షులుగా ధశరధ వాసుని నియ మించారు. గురువారం చిత్తూరు టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా ధశరధ వాసుని నియమించినందుకు నగరి ఎమ్మె ల్యే గాలి భానుప్రకాష్ని ఘనంగా సన్మా నించారు. వాసు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియ మించినందుకు నేను పార్టీకి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడి మరుగుదొడ్డిని తనిఖీ చేసిన డిఇ

నింద్ర, జనవరి 8 ప్రభాతవార్త :

గురువారం మండలంలోని కచ్చరవేడు,కొప్పేడు అంగన్వాడి కేంద్రంలో మరుగుదొడ్డిని డిఇ భాస్కర్ తనిఖీ చేసారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోకవర్గంలో అంగన్వాడి కేంద్రాలకు 6 మరుగుదొడ్డిలు మంజూరు అయినదని వాటిలో రెండు నింద్ర మండలానికి మంజూరు చేసినట్లు తెలిపారు.ఒక్కక్క యూనిట్కి 53వేలు రుపాయిలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసినారని అన్నారు.కార్యక్రమంలో ఎఇ శ్రీధర్రాజు,వర్క్ ఇన్స్పెక్టర్ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

తిరుపతి విద్య,జనవరి 8 ప్రభాత వార్త



శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి నందు గురువారం విద్యార్థిని, విద్యార్థులకు , కళాశాల బోధన బోధ నేతల సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై కళాశాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మా లను నిర్వహించడం జరిగింది . ఈ సంద ర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహనను పెంపొందించుకొని వారికి కావలసిన సమాచారాన్ని వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి ఎప్పటికప్పుడు పొందవచ్చునని తద్వారా సమాజంలో పారదర్శకతను పెంపొందించడానికి సుపరిపాలనకు చక్కటి అవకాశం కలుగుతుందని ప్రజాస్వామ్య పరిపాలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యేందుకు ఈ హక్కు చట్టం ఎంతో దోహదం చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## 5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

నారాయణవనం, జనవరి 8 ప్రభాతవార్త :



మండలంలోని భీమునిచెరువు సచివాలయం వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం భూమిపూజ చేశారు. జాతీయ గ్రామీణా ఉపాధిహామి పథకం ద్వారా 5లక్షల రూపాయాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు, అధికారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సిసి రోడ్డును నాణ్యతతో చేపట్టాలని కోరారు. భవిష్యత్తులో సచివాలయం చుట్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్కుమార్, ఎంపిడిఓ అరుణ, ఎంఇఓలు కోదండనాయుడు, జనార్ధన్రాజు, విద్యుత్ శాఖ ఎఇ ప్రకాష్బాబు, ఎంపిఓ సుఖన్య, ఎంపిఎం ధనంజయనాయుడు, సర్పంచులు ఆరుముగం, రమేష్బాబు, కెజి శారదమ్మగణేషన్ కుమారుడు లక్ష్మణన్, ధర్మలింగం, కార్యదర్శి సుకుమార్, నాయకులు బాబు, నాగయ్య, అచ్చుకట్ల హరి, మాణిక్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగుతున్న ఆండాల్ అమ్మవారి నీరాట్టు ఉత్సవం

నారాయణవనం, జనవరి 8 ప్రభాతవార్త :

నారాయణవనంలో ప్రసిద్ధి చెందిన పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని ఆలయంలో వెలసిన ఆండాల్ అమ్మవారి నీరాట్టు ఉత్సవాలు రెండవ రోజు కూడా ఘనంగా జరుగుతున్నది. ఉత్సవాల్లో రెండవ రోజు గురువారం ఉదయం అమ్మవారి ఆలయంలో శుద్ధి, నిత్యపూజాకార్యక్రమాలను నిర్వహించిన తర్వాత అమ్మవారిని తిరుప్పావై ప్రవచనంతో మేల్కొల్పారు. అనంతరం అమ్మవారిని ఉదయం 6 గంటలకు తిరుచ్చివాహనంపై అధిరోహించిన తర్వాత పురవీధుల్లో ఊరేగించారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల్లో కళా ప్రతిభను వెలికితీయాలి

– సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలు



తిరుపతిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త: సమగ్ర శిక్ష పథకం ఆధ్వర్యంలో ప్రత్యేక అవస రాల గల పిల్లలకు నిర్వహించిన ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎస్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల గల పిల్లల్లో దాగివున్న కళా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇలాంటి వేదికల ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరిగి సమాజంలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభిస్తుందన్నారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ ప్రత్యే క అవసరాలు గల పిల్లలకు చదువుతో పాటు కళా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాలు కల్పిస్తే వారి సమగ్ర అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. తిరుపతి ఉప విద్యాధికారి ఇందిరాదేవి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల గల పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తూ...పిల్లల్లో దాగివున్న నేపుణ్యాలను గుర్తించి, వారి ఎదుగుదలకు సహకరించాలని కోరారు. జిల్లా సహిత విద్యా సమన్వయ కర్త బి.చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల్లో కూడా అనేక ప్రతిభలు దాగి ఉంటాయని, వాటిని గుర్తించి తగిన శిక్షణ అందిస్తే గొప్ప అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ కేడి సారధి, సిఎంవో సురేష్, ఏఎంఓ చంద్రశేఖర్నాయుడు, ఏఎల్ఎస్ సుధాకర్నాయుడు, తిరుపతిరూరల్ మండల విద్యాధికారి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం 90 వ జయంతి వేడుకలు

తిరుపతి కలెక్టరేట్, జనవరి 8 ప్రభాతవార్త



: రాస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ గుత్తా. మునిరత్నం 90వ జయంతిని రాస్ సేవా నిలయం తిరుపతి నందు ఘనంగా నిర్వహించారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం మునిరత్నం విగ్రహానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించారు. ఎస్ వెంకటరత్నం మాట్లాడుతూ మునిరత్నంతో తనకు ఉన్న సాన్నిహిత్యం, కలిసి పనిచేసిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. రాస్ ప్రాజెక్టు డైరెక్టర్ వి నాగరాజ్ మాట్లాడుతూ ఆయన వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శమని వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ద్వారా స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో రాస్ సంయుక్త కార్యదర్శి మమత మాట్లాడుతూ రక్తదానం చేయడంలో ఉన్న చైతన్యం మనదేశంలో తక్కువగా ఉండటం వల్ల ఇప్పటికి నాలుగు కోట్ల మంది ప్రజలు రక్తంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం 200 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాస్ కార్య నిర్వాహక సభ్యులు మహేందర్ రెడ్డి, ఆర్కే ఎంటర్ప్రైజెస్ అధినేత జి. బాలాజీ చౌదరి, యస్. కృష్ణమూర్తి నాయుడు అంకమ నాయుడు రాస్ సిబ్బంది .ప్రసాద్ . నాగరాజు, యువరాజు,. మోహన్, నందిని, సుధారాణి, కవిత, అరుణ ఏంజెల్ తో పాటు అన్ని విభాగాల సిబ్బంది బ్లడ్ బ్యాంక్ సిబ్బంది షాల్గొన్నారు.

## భూమి ఆరోగ్యానికి సాయం సేంద్రియ వ్యవసాయం

కేవీబీ పురం, జనవరి 8 ప్రభాతవార్త:

కేవీబీ పురం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గురువారం తిరుపతి జిల్లా వనరుల కేంద్రం వారిచే రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వనరుల సహాయ సంచాలకులు సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం భూమి ఆరోగ్యం మెరుగుపరచి నాణ్యమైన దిగుబడిని అందిస్తుందని, తద్వారా ఆహార భద్రతను ఆరోగ్య భద్రతను భావి తరాలకు అందించవచ్చని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ అధికం గా రసాయన ఎరువులు వాడకం భూమిని చౌడు చేస్తుందని, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని సేంద్రియ ఎరువును విరివిగా వాడుకోవాలని దాని వలన భూమి ఆరోగ్యమే కాక మనకు ఆరోగ్య భద్రత కూడా లభిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవిప్ర సాద్,కేవీబీపురంమండల ఏపీసీఎన్ఎఫ్ ట్రైనర్లు వెంకటాచలపతి, సుధా, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంకు పథకాలపై కళాజాత ప్రదర్శన

కేవీబీ పురం, జనవరి 8 ప్రభాతవార్త:



మండలంలోని ఒల్లూరు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్(జడ్పీ) హైస్కూలులో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పథకాలపై కళాజాత ప్రదర్శన, అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్యాంకు మేనేజర్ పాల్గొని బ్యాంకు సేవలతో పాటు ప్రధాన మంత్రిసేవలతో పాటు బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కళాకారుల బృందం సభ్యులు ఎం.రామాంజనేయులు, వై.సుధాకర్, ఎం.మధు, వై.రాము, వై.మోహన్ తమ మాటలు, పాటలు, మ్యాజిక్ ప్రదర్శనల ద్వారా ఈ పథకాలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు.బ్యాంకు సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైళ్ళలో అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే వస్తువులు తీసుకెళ్ళకూడదు



పుత్తూరు రూరల్, జనవరి 8 ప్రభాతవార్త: రైల్వే ప్రయాణికుల భద్రత దృష్ట్యా అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే వస్తువులను రైళ్ళలో తీసుకువెళ్ళకూడదని ఆర్పీఎఫ్ పుత్తూరు ఎస్ఐ విజయ్ నాయక్ ప్రయాణికులకు సూచించారు. గురువారం పుత్తూరు రైల్వేస్టేషన్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమల యాత్రకు తిరుపతికి వెళ్లే అయ్యప్ప భక్తులు ఈ విషయాన్ని తప్పని సరిగా పాటించాలన్నారు. రైళ్ళలో ప్రయాణిస్తున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లోను అగరబత్తీలు, దీపాలు, కొవ్వొత్తులు తదితర మండే వస్తువులను వెలిగించకూడదని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద అగ్ని ప్రమాదాలకు దారి తీసే ప్రమాదం ఉందని, తద్వారా ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ అవగాహన రైల్వే సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

## యువజనోత్సవ పోటీల్లో ఎస్వీజేసి విద్యార్థుల ప్రతిభ

తిరుపతి విద్య,జనవరి 8 ప్రభాత వార్త



జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్థానిక రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి రెండు స్థానాలు కైవసం చేసుకొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సి ప్రకాష్ బాబు ప్రతిభ చూపిన విద్యార్థులను ఘనంగా అభినందించారు. ఇందులో సీనియర్ బైపీసీ చదువుతున్న విద్యార్థి శశాంక్ మొదటి బహుమతి గెలుచుకుని రూ.5వేలు నగదు బహుమతి పొందగా, జూనియర్ ఎంఈసీ విద్యార్థి నిశాంత్ చక్రవర్తి రెండవ బహుమతి గెలుచుకుని రూ. 4వేలు నగదు బహుమతి పొందారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,ఉద్యోగులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## మహిళలకు దుప్పట్లు పంపిణీ



వాకాడు, జనవరి 8 ప్రభాతవార్త: స్వర్గీయ ముప్పవరపు ఆదిలక్ష్మి నాలుగవ వర్థంతిని పురస్కరిం చుకుని విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వర రావు పేరిట ఏర్పాటైన ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ దాతృత్వంతో గిరిజన కాలనీ ప్రార్థనా మందిరం వద్ద పాస్టర్ బూదురు కరుణాకర్ చేతుల మీదగా గురువారం గిరిజన కాలనీలోని వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాస్టర్ బి. కరుణాకర్ మాట్లాడుతూ ఈ శీతాకాలంలో నిరుపేదలైన గిరిజన మహిళలకు ఎంవి రావు ఫౌండేషన్ దుప్పట్లను అందజేయడం అభినందనీయమన్నారు. మా తల్లి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె వర్థంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, గిరిజన కాలనీకి చెందిన బి.రూబెన్, బి.మేరీ గిరిజన కాలనీ మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.

## వాకాడులో నేదురుమల్లికి జన్మదిన వేడుకలు



వాకాడు, జనవరి 8 ప్రభాతవార్త: వాకాడులోని చెన్నకేశవ ఆలయంలో గురువారం వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమా నుల మధ్య వైకాపా వెంకటగిరి నియోజవర్గ ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌ని కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ జన్మదినం వేడుకల్లో నెల్లూరు పెంచల్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, సుమంత్ కుమార్, వాకాటి రవికుమార్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 11న హిందూ సమ్మేళనం



వెంకటగిరి, జనవరి 8 ప్రభాతవార్త: ఈనెల 11వ తేదీ పట్టణంలోని మధుర అకాడమీ స్కూల్లో జరిగే హిందూ సమ్మేళనాన్ని జయ ప్రదం చేయాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. పట్టణంలో నాని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం. హిందూ సమాజా నికి అన్ని వర్గాల వారు హాజరుకావాలని కోరారు. ఆర్ఎస్ఎస్ బిజెపి విశ్వహిందూ పరిషత్ వారు సంయుక్తంగా హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందన్నారు. అనేక అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిదురిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణమూర్తి, చేంజ్ తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

## 5 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

సూళ్లూరుపేట, జనవరి 8 ప్రభాతవార్త: సూళ్లూరుపేట మండలం మన్నేముత్తేరి సబ్‌స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 5 ఎంవిఎ ట్రాన్స్ ఫార్మర్‌ను తిరుపతి ఎపిడిసిఎల్ ఎస్ఇ చంద్రశేఖర్ గురువారం ప్రారంభించారు. వేసవిలో అధిక లోడ్‌ను అధిగమించేందుకు ఈ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇ శ్రీనివాసులు, డివైఇఇ ఆర్.శేఖర్, ఏఇ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కొండేపాటిని పరామర్శించిన తేదేపా నేతలు



పెళ్లకూరు, జనవరి 8 ప్రభాతవార్త: ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నేత అయిన కొండేపాటి గంగా ప్రసాద్ చౌదరి సోదరుడు కొండేపాటి సత్యనారాయణ చౌదరి ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పెళ్లకూరు మండలానికి సంబంధించిన తెలుగుదేశం నేతలు గురువారం నాడు సూళ్లూరుపేటలోని ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించి సత్యనారాయణ చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు సంచి కృష్ణయ్య, చిల్లకూరు పిఏసిఎస్ చైర్మన్ కె.వి నాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ కిలారి గోపి యాదవ్, ఏఎంసి డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ పునబాక పోలయ్య, తిరుపతి పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి నూతల పార్టీ ప్రసాద్ నాయుడు, ఉచ్చూరు ప్రసాద్ రెడ్డి, కోట రమేష్, డి సుబ్రహ్మణ్యం, ఏసీ సెల్ ఉపాధ్యక్షులు రాపూరు పరశురాం, ఎం.చంద్ర, ఎం.రవి పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ

ఓజిలి, జనవరి 8 ప్రభాతవార్త: మండలంలోని కరబల్లవోలు, భట్లకనుపూరు గ్రామాల రైతులకు గురువారం పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. కరబల్లవోలు సచివాలయంలో ఆయా గ్రామాల రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందజేశారు. విఆర్ఓలు చంద్రశేఖర్, కస్తూరయ్యలు పాల్గొని వీటిని పంపిణీ చేశారు. మీభూమి-మీహక్కు పేరుతో వీటిని పంపిణీ చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పాస్ పుస్తకాలపై ఎలాంటి ఫోటోలు లేకుండా నేరుగా ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాల పంపిణీ జరిగింది.

## ఘనంగా నేదురుమల్లి జన్మదిన వేడుకలు



వెంకటగిరి, జనవరి 8 ప్రభాతవార్త: వైసిపి నియోజకవర్గ నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి జన్మదిన సందర్భంగా వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మాజీ సీఎం జనార్ధన్ రెడ్డి విగ్రహం వద్ద పార్టీ నాయకులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ శాతరాసి బాలయ్య మాట్లాడుతూ వెంకటగిరి నియోజక వర్గం కుటుంబం చేసిన అభివృద్ధి ఎవరు చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు హరికృష్ణ, కౌన్సిలర్లు మల్లీశ్వరి, సుబ్బారావు, శ్రీనివాసులు, పూజారి లక్ష్మి, కళ్యాణి, మండల కన్వీనర్లు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి నాయకులు మురళీకృష్ణ, సతీష్, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సేద్యమే ఉత్తమం : శ్రీనివాస్



డివి సత్రం, జనవరి 8 ప్రభాతవార్త: భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించాలంటే సేంద్రియ సేద్యమే ఉత్తమ అనుసరనీయ మార్గమని వ్యవసాయాధి కారి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం పోలిరెడ్డి పాలెం గ్రామంలో రైతులకు జిల్లా వనరుల కేంద్రం, తిరుపతి వారు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల మీద పిఎంఆర్‌కెవిపై డిపిఆర్ పథకం కింద జనవరి 7,8వ తేదీల్లో ముందస్తు అభ్యసనా గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు అధికంగా లేదా విచక్షణారహితంగా రసాయనానికి ఎరువులు, పురుగుమందులు, కలుపు మందులు వాడడం వలన రోజు రోజుకి భూమి నిస్సారమవుతుందని అందులో జీవపదార్థం తగ్గిపోవడం వలన స్థిరమైన, నాణ్యమైన దిగుబడిని సాధించలేకపోతున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్ ఎంటి షబీన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా ప్రెసిడెంట్‌గా స్వప్న



వాకాడు, జనవరి 8 ప్రభాతవార్త : అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు స్వప్నను జిల్లా మహిళా ప్రెసిడెంట్‌గా నియమించారు. ఆమె కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకే పరిమితం కాకుండా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆమె సేవలు వినియోగించుకునే విధంగా హ్యూమన్ రైట్స్ ఆలోచించి ఈ పదవిని ఆమెకు అలంకరించారు. రాబోయే రోజుల్లో స్వప్న ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే దిశగా ముందుకు సాగాలని కోరారు. గిరిజన వ్యాధిగ్రస్తులకు, అనేవ వ్యాదులకు బాధపడుతున్న గిరిజన పిల్లలకు అండగా ఉంటూ వారికి కావాల్సిన వైద్య సదుపాయాలు కల్పిస్తారని కొనియాడారు.

## దోష నివారణ పూజల్లో కనకదుర్గమ్మ ఆలయ చైర్మెన్



శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని సేవలో గురువారం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ బోర్రా రాధాకృష్ణ కుటుంబసమేతంగా పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద చైర్మెన్ కొట్టె సాయిప్రసాద్ సారధ్యంలో ఎఇఓ మోహన్,ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు రూ.5వేల టిక్కెట్లుతో సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద పూజలు జరిపించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. స్వాగతం పలికిన వారిలో ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాథ్, రాఘవయ్య, నాగరాజులున్నారు.

## జిల్లా 'దేశం' అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి ఇద్దరు ఎమ్మెల్యేలు డుమ్మా

చిత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం అట్టహాసంగా జరిగిన జిల్లా తెలుగుదేశం కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లాకు చెందిన ఇద్దరు పార్టీ ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సునీల్‌కుమార్ చౌదరిలను ఎంపిక చేసింది. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షణ్ముగరెడ్డి తన ప్రమాణ స్వీకారానికి అందరు హాజరు కావాలని జిల్లాకు చెందిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీమోహన్, గాలి భానుప్రకాష్, అమరనాథరెడ్డి, డాక్టర్ వివిఎం థామస్‌లతో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పార్టీకి చెందిన ఇతర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలిసి అభ్యర్థించి ఆహ్వానించారు. అయితే జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన జిల్లా తెలుగుదేశం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్‌లు గైర్హాజరయ్యారు. అధికార పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడంతో పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిస్తున్నాయి.

## రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



బాలాయపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని సంగవరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే టిడిపి నాయకులు కూని శ్రీహరి, మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, తహసిల్దార్ విజయలక్ష్మి రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ పుస్తకాలతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని, నూతన సంతోషాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈనెల తొమ్మిదవ తేదీ వరకు ఈ పంపిణీ కార్యక్రమం సాగుతుంద న్నారు. భూ యజమానులకు భూ యజమానుపు హక్కు పత్రం పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే, అధికారులు సిసి రోడ్‌కు శంకుస్థాపన చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే పాస్ పుస్తకం ప్రభుత్వ అనుమతి పత్రమని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి చేయలేదని, తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి పంచాయతీరాజ్ డిఈ చంద్రశేఖర్, టిడిపి అధికార ప్రతినిధి కూని శ్రీహరి, టిడిపి నేతలు దాసరి రాజగోపాల్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, కలగంద వెంకటాద్రి, దాసరి కోటి, సర్పంచి గుడి సుమతి, ఏపిఎం కిరణ్, ఏపీవో జ్యోతి, కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌కుమార్‌కు ఘన సత్కారం



రేణిగుంట, జనవరి 8 ప్రభాతవార్త: రేణిగుంట టిఆర్ఎస్ విశ్రాంత ఉద్యోగి ఏఐఆర్ఆర్ఎఫ్ తిరుపతి సి ఆర్ యస్ బ్రాంచ్ కార్యదర్శి ఆర్ఎం విజయ్ కుమార్ ను గురువారం జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయకుమార్ చేసిన సేవలను అభినందించారు. రిటైర్మెంట్ ఉద్యోగానికే కానీ సేవలందించడానికి కాదని విజయకుమార్ రుజువు చేశారన్నారు. కార్యక్రమంలో వర్క్ షాప్ జాయింట్ జనరల్ సెక్రటరీ ఎన్.ఆర్.సి రాజు, సెంట్రల్ ఆఫీస్ కోశాధికారి అనిల్ కుమార్, సెంట్రల్ ఆఫీస్ కార్యవర్గ సభ్యులు, బ్రాంచ్ కోశాధికారి కృష్ణ దాస్, సంజయ్ శేఖర్ పాల్గొని విజయ్ కుమార్ కు శాలువా కప్పి మెమెంటోతో సత్కరించారు.

## పార్లమెంటరీ కార్యదర్శిగా చెలుకుల ప్రమాణస్వీకారం



తిరుపతిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం వేదాంతపురం గ్రామ పంచాయతీకి చెందిన చెలుకుల పరంధామ యాదవ్ గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసారు. ఈ సందర్భంగా పరంధామ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం, విశ్వాసం ఉంచి, కీలక బాధ్యతను అప్పజెప్పిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి సర్వదాఋణపడి ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే నాని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్షేత్రస్థాయి నుండిని పటిష్టం చేస్తానని తెలిపారు. పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు మార్కెట్ యార్డు చైర్మెన్ మౌనిక మునిశేఖర్, అవిలాల సుధాకర్, శ్యామ్‌బాబు, పత్తి మునికృష్ణ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబాలకు ప్రాణహాని వుంది!

### - ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటించి న్యాయం చేయాలి : నీరుగట్టు




తిరుపతి హెల్త్, జనవరి 8 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో వున్న కందాడ దళిత రైతుల సాగులో వున్న భూమిని యధావిధిగా దళితులకే కేటాయించాలని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అనుచరుల నుంచి దళిత కుటుంబాలకు ప్రాణహాని వుందని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటించి దళితులకు న్యాయం చేయాలని తిరుపతి జిల్లా ఆమ్ ఆద్మీ అధ్యక్షులు నీరుగట్టు నగేష్ కోరారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్, ఏర్పేడు మండలం, కందాడ గ్రామంలో 1998 నుండి దళితులు గత 27 సంవత్సరాలుగా వర్షాధార పంటలతో పట్టాదార్ పాసు బుక్కులు కలిగి దట్టమైన అటవి వాతావరణంలో స్థలాన్ని చదునుచేసి, సాగు చేసుకుంటున్న భూములపై కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దేగకన్ను పడింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అనుచరులు దౌర్జన్యంగా ఈ యొక్క దళితులను భూమి నుండి వెలివేయాలని కుట్ర జరిగిందన్నారు. ఈ నేపధ్యాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్‌రెడ్డికి తెలియజేయడానికి వెళ్ళగా బాధిత దళిత కుటుంబాలు ఆయన ఎదుట మొరపెట్టుకోగా ఆ భూమిపై కన్నేసిన కొంతమంది ఎమ్మెల్యే అనుచరులు బాధితుడు, పాత్రికేయుడు వెంకటేశులపై ఎమ్మెల్యే సమక్షంలోనే మీపై వార్తలు వ్రాస్తున్నారని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్, శ్రీకాళహస్తి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ దురుసుగా వ్యవహరించడం చాలా బాధాకరం అన్నారు. ఈ సమావేశంలో బాధితులు గజ్జల కళావతి, చెంగ్రాయులు, చెన్నూరు వెంకటేశులు, సెల్వి ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు తలారి సూరిబాబు, రాయలసీమ అధ్యక్షులు భరత్ నాయక్, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షులు పెనుబాకు కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సైనికుల సంక్షేమం కొరకు రూ.10 లక్షలు వితరణ



తిరుపతి కలెక్టరేట్, జనవరి 8 ప్రభాతవార్త :జిల్లాలోని సైనికుల సంక్షేమ సహాయార్థం గౌరవ జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్.సూచనల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా తిరుపతి జిల్లాలోని స్వయం సహాయక సంఘ సభ్యులు తమవంతుగా ఒక్కొక్కరు రూ. 10/ చొప్పున స్వచ్ఛంద విరాళాలు స్వీకరించమని సూచించిన మేరకు జిల్లాలోని 7 మున్సిపాలిటీలలోని మెప్మా సంఘ సభ్యులు తమవంతుగా జిల్లా సైనికుల సంక్షేమం కొరకు విరాళంగా సీకరించిన రూ. 10 లక్షల చెక్కును మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ . జాల, ఎఫ్రాయిమ్ అర్బన్ జిల్లా సమాఖ్య పదాధికారులు టి. గాయత్రి, టి. సుమలత చేతుల మీదగా తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్‌కి అందజేశారు. కలెక్టర్ మెప్మా సిబ్బందిని సంఘ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంస్థాగత నిర్మాణ నిపుణులైన సి.వి.రమణ మెప్మా ఏవో టీ జయరాం పాల్గొన్నారు.

## కోర్టులో బాంబు భయం




పుత్తూరు రూరల్, జనవరి 8 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో జిల్లా వ్యాప్తంగా అప్ర మత్తత నెలకొందని పుత్తూరు సీఐ రెడ్డిశేఖర్ తెలిపారు. గురువారం గుర్తు తెలియని వ్యక్తి జిల్లా జడ్జికి పంపిన మెయిల్‌లో కోర్టు ప్రాంగణంలో బాంబు ఉందని హెచ్చరించ డంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో భద్రతా చర్యలలో భాగంగా పుత్తూరు కోర్టు ఆవరణలో పుత్తూరు సీఐ రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఆకస్మాత్తుగా చోటు చేసుకున్న పరిణామాలతో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు కొంతసేపు భయాందోళనకు గురయ్యారు. పుత్తూరు కోర్టు పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించకపోయినా, పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పోలీసులు ముమ్మర తనిఖీలు కొనసాగించారు. ఈ బెదిరింపు మెయిల్ ఆకతాయిల పని అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కోర్టు పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు సీఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వి.కోట, జనవరి 8 ప్రభాతవార్త: వి.కోటపేర్నంబట్ జాతీయ రహదారి ఏడుచుట్లు కోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతమాకులపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణప్ప(65 )టివిఎస్ వాహనంలో సొంత పనుల నిమిత్తం వి.కోటకు వెళ్లి ఏడుచుట్లు కోట వద్ద గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యాడు.మృతునికి ఒక కుమారుడు ఇతను గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు.ఈ క్రమంలో కేజీ యాప్ నుండి తమిళనాడు వైపు వెళుతున్న టూరిస్ట్ బస్సు వేగంగా ఢీకొంది.ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సత్యవేడు కోర్టులో బాంబు స్క్వాడ్ తనిఖీలు



సత్యవేడు, జనవరి 8 ప్రభాతవార్త: సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టులో గురువారం సాయంత్రం బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. చిత్తూరు జిల్లా కోర్టుకు మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు రావడంతో బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టారు. దీంతో తిరుపతి జిల్లాలోని అన్ని కోర్టులో బాంబు తనిఖీలు చేపట్టాలని అధికారుల ఆదేశాల మేరకు సత్యవేడులో కూడా బాంబు తనిఖీలను నిర్వహించారు. తిరుపతి నుంచి వచ్చిన బాంబు స్క్వాడ్ బృందం న్యాయమూర్తి వెంకట నాగరాజు అనుమతి మేరకు సత్యవేడు ఎస్ఐ సాయినాథ్ చౌదరి ఆధ్వర్యంలో కోర్టు లోపల, ఆవరణలో, కోర్టు పరిసరాల్లోని తహసీల్దార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో ఎక్కడా ఎటువంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లేవని నిర్ధారించారు. అనంతరం పరిస్థితి పూర్తిగా సురక్షితమని బాంబు స్క్వాడ్ బృందం కోర్టు అధికారులకు తెలియజేశారు.

## అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి విద్య,జనవరి 8 ప్రభాతవార్త: ఎస్వీయూలో అధ్యాపకుల సమస్యలను పరిష్కరించి,ఖాళీగా ఉన్న సుమారు 500 రెగ్యులర్ అధ్యాపకుల నియామకాన్ని చేపట్టాలని అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవీ రామిరెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం వర్సిటీ వీసీ టాటా నర్సింగరావును కలిసి సమస్యలను విన్నవించారు. అనంతరం వీసీ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అధ్యాపకుల పదోన్నతులకు సంబంధించిన కెరీర్ అడ్వాన్స్డ్ స్కీమ్ నిర్వహణ, 2004 విశ్వవిద్యాలయ నోటిఫికేషన్ ద్వారా చేరినటువంటి అధ్యాపకులకు పాత పెన్షన్ వర్తింపు, ప్రతినెల మొదటి వారంలో అధ్యాపకులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించినట్లు తెలిపారు.అలాగే వర్సిటీలో స్వామి వివేకానంద,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాల ప్రతిష్ట, రాత్రి వేళల్లో అడవి జంతువుల నుండి రక్షణ, అకాడమిక్ కన్సల్టెంట్ లకు అసిస్టెంట్ ప్రొఫెసర్ ( ఆన్ కాంట్రాక్టుగా )హోదా మార్పు, అకాడమిక్ కన్సల్టెంట్లు, టీచింగ్ అసిస్టెంట్లకు జీవో నెంబర్ 110 ప్రకారం జీతాలు చెల్లింపు,యూనివర్సిటీ హెల్త్ సెంటర్లో ఎక్సరే,స్కానింగ్ వినియోగం తీసుకురావాలని పలు అంశాలపై చర్చించినట్లు తెలియజేశారు.వీటినంత తొందరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వీసీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎబిఆర్ఎస్ఎం కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, ఇంజనీరింగ్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి, డాక్టర్ జి వి రమేష్ బాబు, డాక్టర్ వెంకటసుబ్బయ్య, డాక్టర్ వివేక్ పాల్గొన్నారు.

## శివయ్య సేవలో గోవా మంత్రి



శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సేవలో గురువారం గోవా రవాణా, పారిశ్రామిక, పంచాయతీరాజ్‌శఖ మంత్రి మావిన్‌గోడింహో కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. వారికి బిజెపి నాయ కులు పరిపాలనా భవనాల వద్ద ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సూచనలతో బిజెపి నాయకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. వారికి ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి అందించారు. స్వాగతం పలికిన వారిలో చందూరాయల్, రమేష్‌నాయుడు, శ్రీధర్ తదితరుల పర్యవేక్షణలో స్వాగతం పలికారు.

## ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు మెరుపు దాడి

### ఒక జెసిబి, నాలుగు ట్రాక్టర్లు సీజ్-పోలీసుల అదుపులో ఆరుగురు



రేణిగుంట జనవరి 8 ప్రభాతవార్త: రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీసులు గురువారం మెరుపు దాడులు నిర్వహించి ఐదు ట్రాక్టర్లు, ఒక జెసిబి నీ సీజ్ చేసి 6 మంది డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి పరివేక్షణలో రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలో రూరల్ సీఐ మంజునాథరెడ్డి, తమ సిబ్బందితో స్వర్ణముఖి పరివాహక ప్రాంతమైన పిల్లపాలెంలో ఇసుకను అక్రమ రవాణా పై కొరడా ఝుళిపించారు. ఈ క్రమంలో అక్రమంగా ఇసుకను తవ్వుతున్న జెసిబిని, ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, జెసిబి డ్రైవర్ ట్రాక్టర్ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. ఆపరేషన్ లో పాల్గొన్న సిఐ మంజునాథరెడ్డి, సిబ్బంది మణి, మునుస్వామి, గోపి, వాసులను డీఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు. ప్రభుత్వ సంపద అయిన ఇసుక అక్రమ తవ్వకం, తరలింపు చట్టరీత్యా నేరమని అలాంటి నేరానికి పాల్పడిన వారికి శిక్షలు కఠినంగా ఉంటాయని డిఎస్పి హెచ్చరించారు

## టోల్‌పాజా వద్ద ప్రత్యేక తనిఖీలు



శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి-తిరుపతి రహదారిలోని మేర్లపాక టోల్ ప్లాజా వద్ద గురువారం మెటారు తనిఖీ అధికారి దామోదర్‌నాయుడు వారి సిబ్బంది సహకారంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా దామోదర్‌నాయుడు మాట్లాడుతూ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి-తిరుపతి మధ్య ఆరులేన్ల రోడ్లు ప్రారంభించిన ఏర్పేడు పోలీసు స్టేషన్ పరిధిలో ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని వివరించారు. 2024లో 36 ప్రమాదాలు జరుగగా 25మంది మరణించినట్లు వివరించారు. 2025లో 25 ప్రమాదాలు జరుగగా 25మంది మరణించినట్లు 36మంది క్షతగాత్రులైనట్లు వివరించారు.ఈ రహదారిలో ప్రయాణించే వాహన దారులు తప్పని సరిగా మధ్యవరుసలోనే ప్రయాణించాలని వాహనాన్ని అధిగమించే సమయంలో మాత్రమే మొదటి వరుసలోకి రావాలని తెలిపారు.ఈ రహదారిపై వెళ్ళు కార్లు ఇతర వాహనాలు నూరు కిలోమీటర్లు కంటే మించి వేగం వెళ్ళరాదన్నారు. లారీలు,బస్సులు 80కి.మిల వేగం మించరాదని సూచించారు. ద్విచక్ర వాహనం దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన' అనే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టామని దామోదర్ నాయుడు వివరించారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో ఏర్పేడు పోలీసులు పాల్గొన్నారు.